నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 21, మార్చి 2024




## పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి : పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా స్థానిక పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...

2వ పేజీలో...

# వెలగని హైమాస్ లైట్లు...

కానరాని రోడ్డు సేఫ్టీ సూచికలు
పొంచి ఉన్న ప్రమాదం.



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథ పాలెం మండలం ఇల్లందు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో కోయచలక క్రాస్ రోడ్డు నుంచి జింకల తండా క్రాస్ రోడ్డు వరకు గత ప్రభుత్వ పాలకులు నిధులు వెచ్చించి డివైడర్ పెంచడమే కాకా,సెంట్రల్ లైటింగ్ తో హైమాస్ లైట్లు ఏర్పాటు చేశారు.అవి ఇప్పుడు ఉత్సవ విగ్రహం లా వెలుతురు లేకుండా మొక్కుబడిగా కనిపిస్తున్నాయి.పోల్ నిల్చోబెట్టి కనెక్షన్ ఇచ్చి వెలుతురు ప్రసాదించడంలో అధికారుల నిర్లక్ష్యధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.

2లో...



## ఇమ్యూనిటీని పెంచే సీమ చింత

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:** మానవ శరీరంలో ఇమ్యూనిటీ పెరిగేందుకు పకృతి మనకి ప్రసాదించిన వాటిలో ముఖ్యమైనవి సీమ చింతకాయ.వేసవి రావడంతోటే సీమచింత కాయలు,ముంజకాయలు వచ్చేస్తాయి.ముఖ్యంగా సీమచింతకాయలు తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.వగరు రుచితో కొన్ని తీపి రుచితో కొన్ని వుంటాయి.ఐతే వీటిలో ఎక్కువగా తీపి చీమచింతకాయలు ఇష్టపడతారు.సీమ చింతకాయలు లోపలి గింజలు తినకూడదు. ఈ సీమ చింతకాయలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలుచాలా ఉన్నాయి.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు.

2లో...

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

2లో...



## స్వేచ్ఛాయుత న్యాయబద్ధ ఎన్నికలకు తమ వంతు కృషి చేయాలి

జిల్లా పాలన అధికారి వి.పి.గౌతమ్



ఖమ్మం, మార్చి 20: జిల్లాలో స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు తమ వంతు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, ఎక్సైజ్, వ్యయ నియంత్రణ కమిటీతో ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాల జప్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

2లో...

## పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**మొదటి పేజీ తరువాయి**

ముందు జాగ్రత్తగా హిస్టరి షీటర్లు, చెడు నడత కలిగిన రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు నిఘా పెట్టాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేయలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నేరాలకు పాల్పడకుండా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని సూచించారు.అక్రమ నగదు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులలో 24%ఇ%7 నిఘా ఉండాలన్నారు. అదేవిధంగా సాధారణ ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపులో ఎన్నికల మార్గదర్శకాల పాటించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖ కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా ఆయుధాల లైసెన్స్ కలిగి ఉన్నవారు వెంటనే వాటిని స్థానిక పోలీసు స్టేషన్లలో డిపాజిట్ చేయాలని సూచించారు.గత ఎన్నికలలో నమోదు అయిన కేసులు, చార్జ్‌షీట్ దాఖలు, తుది నివేదికను ఈ సందర్భంగా పరిశీలించారు. సి-విజిల్ అప్లికేషన్స్ పై విస్తృత ప్రచారం చేయాలని,యువతతో సమావేశాలు నిర్వహించి సి-విజిల్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ నిశితంగా పరిశీలిస్తోందని, ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటిస్తూ సమర్థవంతంగా విధుల నిర్వహించాని ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ విధులు సులభతరం చేయడంతో పాటు మెరుగైన పోలీసింగ్, జవాబుదారీతనం పెంపొందించేందుకు పోలీస్ స్టేషన్ పరిధిని మూడు నుండి నాలుగు సెక్టార్లగా విభజించి ఎస్సై/ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్ కు భాధ్యతలు అప్పగించేందుకు వీలుగా మ్యాపింగ్ సిద్ధం చేయాలన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఎస్పీఅవినాష్ కుమార్ తదితరులుపాల్గొన్నారు.

# ఇమ్యూనిటీని పెంచే సీమ చింత

సీమ చింతకాయలు తింటే శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తి వస్తుంది.వీటిలో విటమిన్,ఎ,బి,సిలతో పాటు మెగ్నీషియం,ఐరన్ ఇంకా ఇతర పోషకాలు పుష్కలంగా వుంటాయి.జ్ఞాపకశక్తిని పెంచి,ఏకాగ్రతను కలిగించే గుణం వీటిలో వున్నాయి.సీమ చింతకాయలను డయాబెటిక్ వ్యాధిగ్రస్తులు కూడా తగు మోతాదులో తినవచ్చు.బరువు తగ్గాలనుకునేవారికి సీమచింతకాయలు మంచి ఆహారం అని చెప్పవచ్చు.మానసిక ఒత్తిడితో బాధపడేవారికి సీమ చింతకాయలు ఔషధంలా పనిచేస్తాయి.సీమచింతలో క్యాల్షియం నిల్వలున్న కారణంగా ఎముక బలానికి ఉపయోగపడతాయి.మోతాదుకి మించి వీటిని తింటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు.గర్భిణీలు,బాలింతలు వీటిని తినకుండా వుండటమే మంచిది.వగరుగా వుండే సీమచింతకాయలు తింటే గొంతు పట్టుకుంటుంది కనుక వాటిని తినకూడదు అని అంటుంటారు.

## స్వేచ్ఛాయుత న్యాయబద్ధ ఎన్నికలకు తమ వంతు కృషి చేయాలి జిల్లా పాలన అధికారి వి.పి.గౌతమ్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** జిల్లాలో స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు తమ వంతు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, ఎక్సైజ్, వ్యయ నియంత్రణ కమిటీతో ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాల జప్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలను నియంత్రించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకర్లు పెద్ద మొత్తంలో లావాదేవీలు, బల్క్ లావాదేవీలు, ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో డిజిటల్ లావాదేవీల రోజువారి నివేదిక సమర్పించాలన్నారు. డబ్బు రవాణా విషయమై అన్ని బ్యాంకుల బ్రాంచీలు క్యూఆర్ కోడ్ జనరేట్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టిలలో సీజ్ అయిన వాటికి వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలన్నారు. బ్యాంకుల్లో పొలిటికల్ మెసేజ్ లు, రాజకీయ నాయకుల ఫోటోలు ఉంటే వెంటనే తొలగించాలన్నారు. పెట్రోల్ పంప్, గోల్డ్ జ్యూవెల్లరీ యజమానులు రోజువారి నగదు లావాదేవీలు, ఎంత నగదు, ఎవరి ద్వారా వెళుతుందో వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో రూ. 1,69,904 విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు, 21 బెల్ట్ షాపులను సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంకర్లు, ఐటి అధికారులు, జిఎస్టీ అధికారులు, పెట్రోల్ పంప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# వెలగని హైమాస్ లైట్లు

**మొదటి పేజీ తరువాయి**



రాత్రి సమయంలో వారి గమ్యస్థానాలకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత కాంట్రక్టర్, ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో సాయంత్రం ఆరు అయితే అంధకారం లో ఆప్రాంతం కనిపిస్తోంది.రోడ్డు ప్రధాన మార్గంలో హైమాస్ లైట్లు వెలగక పోగ,డివైడర్ కు...రోడ్డు మధ్యలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో తరచు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జింకలతాండా కు వెళ్లే మూల మలుపు ప్రమాదంగా మారింది. రాత్రి 7 గంటలు ఐతే టూ వీలర్లపై వెళ్లే వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.జింకల తండా క్రాస్ రోడ్డు వద్ద ఉన్న తహసీల్దార్, ఎంపిడిఓ ఆఫీస్,మండల పోలీస్ స్టేషన్ కు పనుల నిమిత్తం వచ్చే పబ్లిక్ కు ఆలస్యమైతే చీకటిని చూసి బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికైనా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుని లైట్లు వెలిగించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### లో ఓల్టేజ్ తో అంధకారంలో ప్రభుత్వ కార్యాలయాలు

**ఇబ్బంది పడుతున్న కార్యాలయ సిబ్బంది**

గత ప్రభుత్వం రఘునాథ పాలెం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఒకే దగ్గరకు చేర్చి ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ లను నిర్మించింది.తహసీల్దార్ ఆఫీస్,పోలీస్ స్టేషన్ బిల్డింగ్ లకు అప్పటి ప్రభుత్వ పాలకులు ఒక్కో బిల్డింగ్ నిర్మాణానికి 50 లక్షల చొప్పున కోటి రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టారు. తహసీల్దార్, పోలీస్ స్టేషన్ బిల్డింగ్ లయితే పూర్తయినయి.అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ రాష్ట్ర హోమ్ మినిస్టర్ మహమ్మద్ అలీ,రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లు అట్టహాసంగా ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ కు,తహసీల్దార్ ఆఫీస్‌లకు ప్రహరీ గోడలు నిర్మించకపోవడంతో అందవిహీనంగా తయారయ్యాయి. పోలీస్ స్టేషన్ కు పని నిమిత్తం వచ్చే పిర్యాదు దాడులకు కామన్ టాయిలెట్స్ నిర్మించకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా మహిళల అవస్థలు చెప్పలేనిది. పంచాయతీరాజ్ అధికారుల నిర్లక్ష్యంగా స్పష్టంగా కనిపిస్తోంది.అదేవిధంగా తహసీల్దార్, పోలీస్ స్టేషన్ లకు నిత్యం పవర్ లో ఓల్టేజ్ బాధిస్తుంది. ప్రత్యేకంగా విద్యుత్ శాఖ అధికారులు రెండు ఆఫీస్ లకు కలిపి ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేసి పవర్ సప్లైలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత శాఖల ఉద్యోగులు కోరుతున్నారు..





# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి**









బుధవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలంలోని పెద్దతాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మద్దులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పొన్నెకల్ కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ నాగశేషు, ఖమ్మం రూరల్ ఎంపిడివో ఎస్. కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధికారి శ్యా%శీ%సన్, అధికారులు తదితరులు ఉన్నారు.

### అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతాండ, మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలు ఎంతమంది ఉన్నది, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో స్టోర్స్ ను తనిఖీ చేసి, సామాగ్రి నిలువను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం నుండి ఇస్తున్న గుడ్ల నాణ్యతను పరిశీలించారు. గుడ్ల బరువు ను తూకం వేయించారు. అగ్రిమెంట్ ప్రకారం గ్రుడ్ల బరువు వుండేలా చూడాలన్నారు. అనంతరం పొన్నెకల్ వద్ద పురోగతిలో ఉన్న ఖమ్మం సూర్యాపేట హైవే రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు విస్తరణలో విద్యుత్ స్తంభాల పనులు పూర్తయినట్లు ఒకవైపు రోడ్డు పనులు కొనసాగుతున్నట్లు, నెలాఖరుకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, రేడియం స్టిక్కర్లు ప్రదర్శించాలని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా సహాయ కలెక్టర్ యువరాజ్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, నేషనల్ హైవే ఇఇ యుగంధర్ రావు, అధికారులు తదితరులు ఉన్నారు.





# శ్రీ రాజరాజేశ్వరి రైస్ ఇండస్ట్రీస్(ఆర్ ఆర్ ఆర్) ఘనంగా ప్రారంభం

**కల్లూరు సూర్య న్యూస్ మార్చి (20) :**
మండల పరిధి రామ కృష్ణాపురం కు దగ్గరలో కొర్లగూడెం రోడ్డులో అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతోనిర్మించిన శ్రీ రాజరాజేశ్వరి రైస్ ఇండస్ట్రీస్ (ఆర్ ఆర్ ఆర్) లిమిటెడ్ ను నిర్వాహకులు బుధవారం ఘనంగా ప్రారంభించారు.వేదమంత్రాలు, యజ్ఞం, హెూమ మంత్రోచ్ఛరణలతో శాస్త్రబద్ధంగా ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్లూరు మండలంలోని అతి పెద్దదైన ఈ రైస్ మిల్లు లో ధాన్యం మర పట్టించడంతోపాటు, బాయిల్డ్ రైస్ , ఇంకా అనేక వినూత్న పద్ధతులు ఈ రైస్ మిల్లు లో ఉన్నాయి. ఈ మిల్లు వల్ల కల్లూరు మండలం ప్రాంత రైతాంగనికే కాకుండా,పెనుబల్లి తల్లాడ మండలాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ రంగాల ప్రముఖులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యజమానులుదారా రామారావు ,దారా ఆది నాగ శేషగిరిరావు (బాబు), పోట్రు సుదాకరావు, వంకదారు రాఘవేంద్రరావు ((రఘు) , దారా రమేష్ గుప్తా, దారా రాగేష్ (పండు) , వివిధ రాజకీయ పార్టీల నాయకులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరైనారు.



అనంతరం వారికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

# విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన సదస్సు

**కల్లూరు మార్చి20(సూర్య న్యూస్):**
, ఖమ్మం నెహ్రు యువ కేంద్రం అధ్యర్యంలో జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల, అకౌంట్స్ ప్రోగ్రాం అధికారి కమర్తపు భానుచందర్ ఆదేశాల మేరకు కోవెలాశ్రీ వెల్ఫేర్ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కాసిన కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు కు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం కల్లూరు ప్రతిభ డిగ్రీ కళాశాల, ప్రతిభ విద్యా సంస్థల అధినేత లక్కినేని ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఆర్ .ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కు నమోదుకు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఫోన్లో యాప్ ద్వారా ఓటర్ గైడ్ సెర్చ్ యువర్ నేమ్, ఇన్ ది ఓటర్ లిస్ట్, ఓటర్ హెల్ప్లైన్ యాప్ లో ఫారం 6బి , ఫారం 8 , ఫారం 7 గురించి వివరించి ఆన్లైన్ ద్వారా ఓటు అప్లై చేసుకోవచ్చని తెలిపారు. ఓటుహక్కు ను దుర్వినియోగం చేసుకోకుండా సరైన రీతిలో ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రతిభ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు 150 మంది కార్యక్రమంలో పాల్గొని ఓటు ప్రతిజ్ఞ చేసి, ఓటు అవేర్నెస్ పోస్టర్ ని ప్రారంభించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, డిటి బాబ్జి ప్రసాద్,





పిఈటీ వీరరాగవయ్య, త్రివేణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కోవెల శ్రీ యూత్ క్లబ్ కి, పి. వీర రాఘవయ్య , త్రివేణి కి కృతజ్ఞతలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పన చేయాలి

## – జిల్లా ఎన్నికల అధికారి వి.పి గౌతమ్





**ఖమ్మం (సూర్య బ్యూరో ):**
పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ రఘునాధపాలెం మండలం జగ్యాతండా, చెరువుకొమ్ము తండా, వేపకుంట్ల, చింతగుర్తి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, అందులోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో తహసీల్దార్ విల్సన్, ఎంపిడిఓ అశోక్ కుమార్, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎంఇఓ శ్రీనివాస్, ఎఇ విశ్వనాథ్, ఎంపిఓ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు తదితరులు ఉన్నారు.

# చలివేంద్రంను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ



**సూర్య మేజర్ న్యూస్**
స్థానిక ట్రంక్ ప్రాంతంలోని ఆర్జేసి కళాశాల సమీపంలో ఫోర్ వీలర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ బుదవారం ప్రారంభించారు.

ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాట సారుల దాహార్తి ని తీర్చేందుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిఎ ారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ వారి నిఆయన ఈ సందర్భంగా అభినందించారు. అసోషి యన్ బాధ్యులు ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్ లోనూ కొనసాగించాలని కృష్ణ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హరినాథ్, కేసగాని రవి, పొన్నూరు లక్ష్మణ్,కెవి చారి ,బుజ్జి,భాస్కర్, ఇబ్రహీం,ఎస్. కె.పాషా పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సన్మానించిన

## –వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–**
ముదిగొండ మండలం వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులు రాయల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన రాయల నాగేశ్వరరావుకీ రాష్ట్ర స్థాయిలో పదవి దక్కడం నిజాయితీ నిబద్ధత కు దక్కిన గౌరవం అని మున్ముందు వారు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షి%శీ%చారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావూరి పకిరయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుడిపూడి ఝాన్సీ, మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కందుల బాలచందర్, ఉపాధ్యక్షులు గంట వెంకట్రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంట కృష్ణ, సేవాదళ్ అధ్యక్షులు చిర్ర శ్రీను, కట్ల సత్యనారాయణ, కట్ల కృష్ణ మోహన్,కట్ల కాంతారావు, గంట ఉప్పలి బంక లక్ష్మయ్య చుంచు వీరబాబు, కటారి నాగరాజు, పల్లె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ రాజకీయ నేత చలమాల

## – ఘనంగా చలమాల గంగాధర్ 13వ వర్ధంతి





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
చలమాల గంగాధర్ రావు 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చలమాల చిత్ర పటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి పూల దండ వేసి నివాళులర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు కలకోట చిన్న వెంకటేశ్వర్లు జండా ఆవిష్కరణ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షత జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన దశలో ఉన్నామని, నేటి కేంద్ర పాలకులు అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎండగట్టాలని అన్నారు. నేడు పెరుగుతున్న ధరలు నిరుద్యోగ సమస్యల పైన పాలకులు అనుసరిస్తున్న విధానాలపైన అనేక పోరాటాలని చేసి, గంగాధర్ రావు నిజమైన నివాళులు అర్పించడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ మతాల, కులాల, ప్రాంతీయ వాదాల పేరు మీద ప్రజలను విడదీసి పాలకులు పాలన చేస్తున్నారని విమర్శించారు. వాటి నుండి రక్షించుకోవడం కోసం రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి పార్లమెంట్ ఎన్నికలు ఉపయోగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వరరావు, కాటినేని శ్రీనివాసరావు, టైలర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఎస్కే భాషా, తడికమళ్ళ చిరంజీవి, చలమాల నరసింహారావు, అన్నపురెడ్డి లక్ష్మయ్య, మిద్దె స్వామి, సిపిఎం మండల నాయకులు గుడిమెట్ల బాబు, కండే సత్యం, మిట్టపల్లి నాగమణి, రాజనేని మంగమ్మ, మామిళ్ళ సోమయ్య, టైలర్స్ యూనియన్ నాయకులు, హమాలి, ఆటో, రంగాల కార్మిక వర్గం పాల్గొన్నారు.

# పూసల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




**– బీసీ సంక్షేమశాఖ మంత్రిని కోరిన మద్దిశెట్టి**

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – పూసల కులాన్ని ఎంబీసీలో చేరుస్తూ పూసల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌నీ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి జనరల్ సెక్రటరీ మద్దిశెట్టి సామెల్ కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నంని మర్యాదపూర్వకంగా కలిసి మెమోరాండం అందచేశారు. స్పందించిన మంత్రి పూసల కులానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా బీసీలపై జరుగుతున్న దాడులు, వారికి రావాల్సిన హక్కులు, 2017–18 బీసీ కార్పొరేషన్ రుణాల విషయం కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ రమేష్‌నాయక్, బాణోత్ రవి, గుగులోత్ నాగేశ్వరావునాయక్, పలగాని శ్రీనివాసరావుగౌడ్, ఎండీ.రంజాన్, పలగాని తేజ, కనకపూడి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చైర్మన్లుగా పోదెం, బెల్లయ్య

**– శుభాకాంక్షలు తెలిపిన జిల్లా జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి**




దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్యను, తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన తేజావత్ బెల్లయ్య నాయక్‌లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి జనరల్ సెక్రటరీ మద్దిశెట్టి సామెల్ బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కోర్టర్స్‌లో నూతన చైర్మన్ పొదెం వీరయ్య, బెల్లయ్యనాయక్‌లకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రమేష్, బానోతు రవి, గుగులోతు నాగేశ్వరరావు, పలగాని శ్రీనివాసరావుగౌడ్, రాజులపాటి ఐలయ్య, ముక్తి మల్లేష్, పూనక రాందాస్, పూనెం సూరయ్య, పలగాని తేజ, కనకపుడి నాగార్జున, ఎండి.రంజాన్, తదితరులున్నారు..

## ఈ నెల 23 నుండి ఏకులపోతమ్మ తిరునాళ్ళు...



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని ముద్దులగూడెం గ్రామస్టేజి వద్ద వేంచేసి ఉన్న ఏకుల పోతమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవం ఈ నెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ సభ్యులు దొడ్డా రమేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జరగబోయే తిరునాల మహోత్సవంలో ప్రత్యేకపూజ కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించబడతాయని తెలిపారు. ఈ క్రమంలోనే తిరునాళ్ళు జరిగే 3 రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ దిశలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో మాలలకు అన్యాయం



**–మాల మహానాడు మండల అధ్యక్షుడు పిల్లి రవి వర్మ**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో మాలలకు, మాల ఉపకులాలకు అన్యాయం జరిగిందని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో మాల కులానికి ఒక్క చైర్మన్ పదవి కూడా లేకపోవడం బాధాకరం అన్నారు. మాల కులానికి చెందిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, కాంగ్రెస్ లో మాల ఎమ్మెల్యేలు ఉండి కూడా ఒక్క కార్పొరేషన్ చైర్మన్ పదవి కూడా ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. సిఎం రేవంత్ రెడ్డి వాళ్ల కులాలకు అధిక సంఖ్యలో కార్పొరేషన్ చైర్మన్ కేటాయించారని, గత ప్రభుత్వంలో మాలలకు కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ మాలలను పూర్తిగా విస్మరించిందన్నారు.మాల ప్రజాప్రతినిధులు దీనిపై వెంటనే స్పందించి మాలలకు న్యాయం జరిగేలా పార్టీలో ఒత్తిడి తేవాలని సూచించారు. లేదంటే రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాలలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులకు సమాన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా దేవాలయ వార్షికోత్సవం..

**– బోనమేత్తిన మహిళలు– చిన్నారులు..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) – మండల పరిధిలోని జానకిపురం గ్రామ శివారులో వేంచేసిన శ్రీశ్రీశ్రీ సత్యమ్మ తల్లి దేవాలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవంలో గ్రామం నుండి మహిళలు, చిన్నారులు బోనంమేత్తి డప్పు వాయిద్యాలు, సన్నాయి మేళాలు, శివశక్తుల విన్యాసాలతో ఊరేగింపుగా తరలివచ్చి బోనాలను అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు.



## శుభకార్యాలయాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం




మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) – మండలం లోని శ్రావ్య నర్సింగ్ హోమ్ డాక్టర్ జయశ్రీ ఆదిత్యన్ దంపతుల కుమార్తె డా శ్రావ్య, డా హరీష్ కుమారుడి ఉయ్యాల వేడుక పెద్దమ్మ తల్లి గుడి సన్నిధిలో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేసారు.

**– ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం**

మణుగూరు మండలం చెరువు ముందు సింగారం గ్రామంలో కారం సారయ్య (లేటు). మంగతాయిల దంపతుల కుమార్తె సమతశ్రీ ఓణీల అలంకరణ వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.

–మారుతీ సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలపరిధిలోని గుట్టమల్లారం గ్రామంలో సంతోష్ మారుతీ వారి సర్వీసింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు.సంతోష్ మారుతీ బృందం పాయం ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టి యూసి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**



కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపిడివో, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యుఎస్ ఇంజినీర్లతో తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జలాశయాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందు ముందు ఏ ఏ ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో, ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ లు చేయాలని, ప్రయివేటు బావులు, నీటి వన రులు లీజుకు తీసుకోనుట చేయాలని అన్నారు. నీటి వనరులు ఉన్న గ్రామాల్లో సరిపోను ఉన్నది లేనిది చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా విషయమై మంజూరు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. బోర్ వెల్ ఆపరేటర్లు అనుమతి లేకుండా ప్రయివేటు బోర్లు వేస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రొత్త బోర్ల మంజూరు విషయమై నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆమె అన్నారు. గత సంవ త్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయా లని అన్నారు. త్రాగునీటి ట్యాంక్ పరిశుభ్రత పూర్తి బాధ్యత పంచాయతీ సెక్రటరీలదే అని ఆమె తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని ఆదేశించారు. జిల్లాలో 350 ఇంకుడు గుంతలు మంజూరు చేసినప్పటికి ఇప్పటివరకు పూర్తి కాకపోవడంపై అసహనము వ్యక్తం చేసారు. వారం రోజులలో అన్ని పూర్తి చేసి నివేదిక సమర్పించాలి అని ఆమె ఎంపీడీఓలని ఆదేశించారు. త్రాగునీటి ఎద్దడి కల్గకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ డిఓ విద్యాచందన, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఇంచార్జ్ డిపిఓ సుధీర్కుమార్, అన్ని మండలాల మిషన్ భగీరథ డిఈలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) – టేకులపల్లి మండలం కొప్పురాయ పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో బుధవారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా ప్రాణ ప్రతిష్ట పూజలు చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి గ్రామ పంచాయతీకి చెందిన వందలాదిమంది ప్రజల మధ్య ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు సమక్షంలో ప్రతిష్ట చార్యులు మారోజు శ్రీనివాసాచార్యులు, వారి బృందం. విక్రమాచార్యులు. చైతన్య చార్యులు,





వసంతచార్యులు. రవితేజచార్యుల చేత విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. లక్ష్మీపురం గ్రామం నుంచి కాకుండా వేరే వేరే గ్రామాలనుంచి ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయంగా ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి తాసిల్దార్, స్పెషల్ ఆఫీసర్, ఎంపీటీసీ శాంతి కుమారి, మాజీ సర్పంచులు, ప్రస్తుత మాజీ సర్పంచులు, దాతలు స్థలదాతలు, గుడి నిర్మాణ కార్యక్రమానికి సహకరించిన దాతలందరూ హాజరయ్యారు. లక్ష్మీపురం అభయాంజనేయ స్వామి గ్రామ కమిటీ సభ్యులు చీమల నరేష్, పురం వీరస్వామిల ఆధ్వర్యంలో ప్రతిష్ట పూజలు ఘనంగా నిర్వహించారు.

## ఉద్యోగులు పనిస్థలాల్లో సేఫ్టీతో పనిచేయాలి

**– ఉద్యోగ సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలి**

**– ఐఎన్టియుసి వైస్ప్రెసిడెంట్ రజాక్, హెచ్ఓడి శ్రీకాంత్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – ఏరియా వర్క్షాప్ ఉద్యోగులు పని స్థలాలలో సేఫ్టీతో చేసే విధంగా కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, వర్క్ షాప్, హెచ్.ఓ.డి, టి.శ్రీకాంత్లు తెలిపారు. బుధవారం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనప్రసాద్ ఆదేశానుసారం ఎండి.రజాక్ ఆధ్వర్యంలో వర్క్ షాప్, హెచ్.ఓ.డి, టి.శ్రీకాంత్తో ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్క్ షాప్, హెచ్.ఓ.డి, ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ నాయకులకు అభినందనలు పాటు శుభాకాంక్షలు తెలియజేశారు, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, కార్మికుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సీనియర్ నాయకులు, బ్రాంచ్ సెక్రటరీ అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘవీర ఐమస్స, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ బొజ్జ వెంకటస్వామి, నాయకులు యం.డి.సత్తార్పాష, సముద్రాల శ్రీనివాస్, జివిఎల్ శ్రీనివాస్, బాబుద్దిన్, కిరణ్, శ్రీమన్నారాయణ, గోపాల్, గొగ్గేల శ్రీనివాస్, కొప్పుల కుమార్, టిఆర్ఎస్ రాజు, చంద్రశేఖర్, సమ్మయ్య, ఎం.డి.గౌస్, శ్రీహరి, టి.రమేష్, శివరాం, కార్యకర్తలు, సభ్యులందరు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల పై నోడల్ అధికారి శిక్షణ



కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – లోక్ సభ ఎన్నికలు 2024 నకు సంబందించి ఎన్నికల కోడ్ అమలు అయినందున జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశాల మేరకు బుధవారం సమీకృత కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎక్సపెండెచర్ నోడల్ అధికారి సయ్యద్ ఖుర్షీద్ ఆధ్వర్యంలో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లందు, పినపాక నియోజకవర్గముల యొక్క అసిస్టెంట్ ఎక్సపెండెచర్ అబ్సర్వర్లు, అకౌంటింగ్ టీం, వీడియో వ్యూవింగ్ టీంలకు ఈ శిక్షణ కార్యక్రమం నీర్వహించారు. ఇందులో భాగంగా ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీంలను ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని, ఎన్నికల వ్యయం ఇతరత్రా అంశాలను సునిశితంగా పరిశీలించాలని తెలియచేశారు. అట్టి అధికారుల విధివిధానాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి ఎండి.అలీం, అన్ని నియోజకవర్గముల అసిస్టెంట్ ఎక్సపెండెచర్ అబ్సర్వర్లు, అకౌంటింగ్ టీం, వీడియో వ్యూవింగ్టీం పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ నిబంధనలకు వ్యతిరేకిస్తే శిక్షార్హులు

**– కోడ్ ఆఫ్ కండక్ట్ను వివరించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కాశయ్య.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్న్యూస్) – మహబాద్ పార్లమెంటరీ ఎన్నికల కోడ్ఆఫ్ కండక్టును వివరించేందుకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కాశయ్య బుధవారం ఇల్లందు రాజకీయ పార్టీ నాయకులతో తహసిల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రానున్న పార్లమెంటరీ ఎన్నికలలో ఏ విధంగా పాల్గొనాలో ఏ విధంగా వ్యవహరించాలో ఏ విధంగా వ్యవహరించకూడదో కాశయ్య వివరించారు. ఎన్నికలలో పాటించవలసిన నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే అందుకు శిక్షార్హులు అవుతారని కాశయ్య తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్, రాజకీయ పార్టీల నుండి సిపీఎం నుండి అబ్దుల్నబి, కాంగ్రెస్ నుండి సుదర్శన్కోరి, సిపీఐ ఎంఎల్ మాస్లైన్ నుండి బుర్ర వెంకన్న, టీడీపీ నుండి శ్యామ్తివారీ, బీజేపి నుండి మురళి, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలి మృతి..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) – రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న మాలోవత్ సుజాత మార్చి ఒకటో తారీకు సాయంత్రం విధులు నిర్వహించుకొని సహ ఉద్యోగి బాణావత్ వీరు తో కలిసి కొత్తగూడెం విద్యానగర్ కాలనీ ఇంటికి వెళుతున్న క్రమంలో చంద్రుగొండ మండలం సీతయిగూడెం గ్రామ శివారులో ద్విచక్ర వాహనానికి వెనక టైరు పంచరవటంతో అదుపుతప్పి వెనుక సీటులో కూర్చున్న ఉపాధ్యాయురాలు కిందపడి తీవ్ర గాయాల పాలయ్యారు. ఆమెను హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం అక్కడినుండి హైదరాబాద్ తరలించారు. ఆమె ఆరోగ్యం విషమించడంతో బుధవారం హైదరాబాదులో మృతి చెందారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. తెలుగు ఉపాధ్యాయురాలు రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా మృతి చెందడంతో మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, గిరిజన సంఘాలు సంతాపం తెలియజేశారు.



## జిల్లా పోలీస్శాఖలో నిరుపయోగకరంగా ఉన్న వస్తువుల వేలం

**– జిల్లా ఎస్పీ రోహిత్రాజు**



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్న్యూస్) – జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో ఉపయోగించి ప్రస్తుతం నిరుపయోగకరంగా మారిన వస్తువులను ఈ నెల 26న ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో వేలం ద్వారా విక్రయించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, ఐరన్ స్క్రాప్, కుట్టు మిషన్, పాత టైప్ మెషిన్స్, ఇతర వస్తువులకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి వేలంపాట నందు ఆసక్తి గల వారు తమ ఒరిజినల్ ఆధార్కార్డుతో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకొని ఆర్ఐ అడ్మిన్ రవి (8712682143) సంప్రదించగలరని తెలియజేసారు.

# వలస ఆదివాసి గ్రామాల్లో పౌష్టికాహారం అందించండి

### – ఎర్రగుంట వలస ఆదివాసి గ్రామంలో పర్యటించిన ఎంపీఓ



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – వలస ఆదివాసి గ్రామాలలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ప్రత్యేకదృష్టి సారించారు. బుధవారం పినపాక మండలం ఉప్పాక గ్రామపంచాయతీ ఎర్రగుంట వలస ఆదివాసి గ్రామంలో స్థానిక సెక్రటరీ అరుణశ్రీతో కలిసి పర్యటించి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. వలస ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అక్కడ గల అంగన్వాడి పాఠశాలను సందర్శించి, ఆ అంగన్వాడి పాఠశాల ఉప్పాక పంచాయతీ పరిధిలో ఉండటంతో అక్కడ బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పంచాయతీ ట్రాక్టర్ సహాయంతో బాలామృతం, పాలు, గుడ్లు తెప్పించి వారికి అందించారు. గ్రామానికి చాలా దూరంలో ఉంటూ వలస ఆదివాసులు పడుతున్న ఇబ్బందులను గమనించారు. అక్కడ ఉన్న మూడు పంపులు సైతం పాడయిపోయి నిరుపయోగంగా ఉన్నాయని వారికి తాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ సమస్యపై అటవీ శాఖ అధికారులతో మాట్లాడతానన్నారు. అంగన్వాడీలో చదువుతున్న పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. గ్రామంలో వెంటనే బ్లీచింగ్ పనులు చేపట్టారు. ఇంతవరకు తమ గ్రామాలకు వచ్చిన అధికారి లేదని తమ సమస్యలు వినే నాథుడే లేదని వచ్చిన అధికారికి ఆదివాసీలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అంగన్వాడి టీచర్ సత్యవతి, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు ముడివి రమేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## టిఎస్ జెంకో ఇంటర్ ప్రాజెక్ట్స్ టోర్నమెంట్‌లో కెటిపిఎస్- విజయం





పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రస్థాయిలో నిర్వహించే టిఎస్ జెంకో ఇంటర్ ప్రాజెక్ట్స్ క్రికెట్, షటిల్, బాడ్‌మెంటన్ టోర్నమెంట్ ఈ నెల 77 నుండి 11వ తేదీ వరకు భూపాలపల్లి కెటిపిపి వారు నిర్వహించారు. ఈ క్రికెంట్, షటిల్, బాడ్‌మెంటన్ టోర్నమెంట్‌లో కెటిపిఎస్–7 దశ క్రీడాకారులు మంచి ప్రతిభ నైపుణ్యతను ప్రదర్శించి విజయం సాధించి ట్రోఫిలను కైవసము చేసుకున్నారు. షటిల్, బాడ్‌మెంటన్ పోటీల్లో డి.రమేష్, వి.రమేష్, అనిల్‌లు, క్రికెట్‌లో 2వ స్థానంలో విజేతలుగా నిలిచిన వారిని చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు బుధవారం కార్యాలయ ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడాకారులకు అభినందనలు తెలియచేసిన యాజమాన్యం యొక్క పూర్తి సహాయ, సహకారములు ఇవ్వగలమని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్తాయిలో కూడా విజయం సాధించి ట్రోఫిలను కైవసము చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సివిల్ ఎస్.యుగపతి, డిఈ ఎస్ఎన్ఎస్.శేఖర్, జనరల్ సెక్రటరీ వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## డ్రైనేజీపై అక్రమ నిర్మాణం తొలగించిన సిబ్బంది



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీపై అక్రమ నిర్మాణం చేపట్టగా పంచాయతీ అధికారులు బుధవారం ఆ నిర్మాణాన్ని తొలగించారు. సారపాకలోని గాంధీనగర్ లో ఓ ఇంటి వద్ద డ్రైనేజీపై అక్రమంగా నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో ఈవో కంది మహేష్ వెంటనే స్పందించి పంచాయతీ సిబ్బందిని అక్కడకు పంపించి అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. పంచాయతీ పరిధిలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈవో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### – మండల పర్యటనలో ఎమ్మెల్యే పాయం

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం ఆధ్వర్యంలో పినపాక మండలంలో ఆయన పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. శుభకార్యాలలో పాల్గొన్నారు. ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో సీనియర్ నాయకులు పుట్టపర్తి త్రిమూర్తులు కుమార్తె గౌరి విజయభార్గవి ప్రధానం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువు ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మీరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, లింగయ్య, శ్రీనివాస్, గట్ల శ్రీనివాసరెడ్డి, శంకరయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కొరసా ఆనంద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ సెంటర్‌లో అన్నప్రాసన



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – టేకులపల్లి మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి కె.మంగతార ఆధ్వర్యంలో రెండవ అంగన్వాడీ కేంద్రం బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసంను ఘనంగా నిర్వహించారు. చిరుధాన్యాల గురించి వాటి నుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు బాలికలకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మంగతార మాట్లాడుతూ అంగన్వాడి పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె.అనురాధ, వైద్య సిబ్బంది తరంగిణి, చంద్రకళ, అంగన్వాడి టీచర్స్ భద్రమ్మ, ఇందిరమ్మ, పద్మ, జి.పద్మ, అశ్విని, మల్లీశ్వరి, ఆయా సుజాత, పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాం

### – తహసీల్దార్ సూర్య నారాయణ



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – పినపాక మండలంలో ఇసుక అక్రమ రవాణా పై ప్రత్యేకంగా ఉంచామని పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. పినపాక మండలంలో ఇసుక రవాణా చేసే ప్రాంతాలను పరిశీలించామని అవసరమైన చోట ట్రంచ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇసుక రాత్రి వేళల్లో అక్రమ రవాణా చేస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం తనిఖీలు ఉంటాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా అక్రమ రవాణా అరికట్టేందుకు సహకరించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా చేసిన ట్రాక్టర్ లను గుర్తించి కేసులు నమోదు చేశామన్నారు. మన ఊరు మన ఇసుక ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటే గ్రామపంచాయతీలకు సైతం లాభం వస్తుందని తెలిపారు.

## ఉపాధి కూలీలకు సరైన వేతనం ఇవ్వాలి

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కూలీలకు సరైన ధర జాతీయ ఉపాధి పథకములకు సరైన వేతనం ఇవ్వాలని ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సారపాక పుష్పరవనం వద్ద ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు సరైన వేతనం అందడంలేదని, వచ్చిన వేతనం ఆటోఖర్చులకే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.272 కూడా ఇవ్వడంలేదని, కేంద్రంలో ప్రభుత్వం ఉపాధి పనిని పూర్తిగా రద్దుచేసేలా ఆలోచించి బడ్జెట్లో నిధులు కూడా కేటాయించడంలేదన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పనులు కల్పించి రూ.600 ఉపాధి కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ ధర ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంజి నరసమ్మ, స్వర్ణ, సోధామని, పద్మ, శైలజ, గంజి ప్రభావతి, మరియమ్మ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# బస్ స్టాండ్ లో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అధికారులు ప్రయత్నాలు

**-ఎన్ని ప్రభుత్వాలు మారినా బస్ స్టాండ్ కు బస్సులు రాని వైనం**

**-25 సంవత్సరాలుగా బస్ సౌకర్యం లేని దమ్మపేట**

**-అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణవాసులు**





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని ఉంది అన్నచందంగా ఉంది దమ్మపేట పట్టణం పరిస్థితి. అశ్వరావుపేట నియోజకవర్గంలోనె దమ్మపేట మండలానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. నియోజకవర్గ రాజకీయపరిధిలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ధారించే శక్తి ఇక్కడి ప్రజలకు,ప్రజాప్రతినిధులకు ఉంది అనటంలో ఎటువంటి అనుమానం లేదు. అటువంటి మండల కేంద్రంలో 25 సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే జలగం ప్రసాద్‌రావు హయాంలో నిర్మాణం చేసి ప్రారంభోత్సవం చేసిన బస్‌స్టాండ్‌కు బస్సులు రాకపోవడం గమనార్హం. ఎంతో రాజకీయ చరిత్ర చైతన్యం కలిగిన మండలంగా పేరు ఉన్న దమ్మపేటలో బస్సు సౌకర్యం కల్పించడంలో అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, విఫలమయ్యారని చెప్పవచ్చు. గత 25 సంవత్సరాలుగా పట్టణ ప్రజలు దమ్మపేటకు బస్సుల సౌకర్యం కల్పించాలని అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, శాసనసభ్యులకు వినతి పత్రాలను పలుమార్లు అందించి విసిగి వేసారి పోయారు. గతంలో శాసనసభ్యులుగా ఉన్న మండలవాసి మెచ్చా నాగేశ్వరరావుకు మందలపల్లి నుండి వెళ్లే ప్రతి బస్సు దమ్మపేట బస్ స్టాండ్ కు వచ్చి వెళ్లేలా బస్సు సౌకర్యం కల్పించాలని మండల కేంద్రం ప్రజలు గోడు వెళ్ళబుచ్చిన చేద్దాం. చూద్దాం... అధికారులతో మాట్లాడతాను.... అన్నారే కానీ.. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం సమస్యను పట్టించుకోలేదు. తర్వాత శాసనసభ్యులుగా గెలుపొందిన జారే ఆదినారాయణ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా బస్ స్టాండ్ ను పరిశీలించారు. ఇది ఇలా ఉంటే బస్టాండ్ లోకి బస్సులు సౌకర్యం కల్పించలేని ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ప్రాంగణంలో షాపింగ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసి నెల నెల అద్దెలతో జేబులు నింపుకుంటున్నారు. కానీ బస్టాండ్ ను పట్టించుకున్న దాఖలాలే లేవని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. యాచకులకు,వ్యభిచారులకు అడ్డగా మారిన దమ్మపేట బస్టాండ్ పట్టణ.....నడిఓడ్డులో ఉండటం సాయంత్రం 6 గంటల తర్వాత మందుబాబులు మందు తాగి వీరంగం వేయటం నిత్యం జరుగుతున్న కార్యక్రమం ఈ సమస్యను పలుమార్లు ఆర్టీసీ జిల్లా అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన, పట్టించుకున్న పాపాన పోలేదని పట్టణ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయంగా తమ అభ్యర్థులను గెలిపించుకునే విషయంలో ఎన్నో ఆలోచనలు చేసే స్థానిక రాజకీయ నాయకులు బస్టాండ్ సమస్య ను ఎందుకు పట్టించుకోవడం లేదు అని స్థానిక రాజకీయ నాయకులను పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్ లోనికి బస్సులు తీసుకురాలేని అధికారులు బస్టాండ్ లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయటం ఏమిటని ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 25 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ మండల ప్రజలకు ఉపయోగకరంగా లేకపోవడంతో రానున్న ఎన్నికల సమయంలో ప్రజాప్రతిథులను



నిలదీయటానికి ప్రజలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆర్టీసీ అధికారులు బస్టాండ్ లో పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థానిక గ్రామపంచాయతీ అనుమతులు కోసం సంప్రదించగా పంచాయతీ అధికారులు నిరాకరించినట్లు సమాచారం. బస్ సౌకర్యం కల్పించడంలో విఫలమైన అధికారులు బస్ స్టాండ్ లో పెట్రోల్ బంకులను ఎలా ఏర్పాటు చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్ లోకి బస్సులను రాకుండా చేసి దమ్మపేట పట్టణ అభివృద్ధిని ఆర్టీసీ అధికారులు కాలరాసారని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయడంతో మండల కేంద్రంలో ఉన్న బస్టాండుకు బస్సుల సౌకర్యం కల్పించాలని పట్టణంలోని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కల్పించుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని పట్టణవాసులు వేడుకుంటున్నారు.

# టేకులపల్లి లో విచ్చలవిడిగా మద్యం అపహరణ

**– మద్యం దుకాణాల లూటీ**

**– అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణ**

**– రూ. కోటికి పైగా మద్యం అపహరణ**



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని మూడు మద్యం దుకాణాల్లో బుధవారం రూ. కోటికి పైగా మద్యం లూటీ జరిగింది. టేకులపల్లిలో మొత్తం నాలుగు వైన్ దుకాణాలు ఉన్నాయి. కొత్త దుకాణాలు ఏర్పడ్డప్పటి నుంచి








ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయిస్తుండగా, మంగళవారం రాత్రి నాలుగు దుకాణాలు సిండికేట్ అయినట్లు తెలిసింది. బుధవారం నుంచి ఒక్కో మద్యం సీసాకు ఎమ్మార్పీ ధరలకంటే అదనంగా రూ. 20 వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ మద్యం దుకాణాలపై దాడికి దిగారు. మొదట ఒక దుకాణంలో ఉన్న మద్యంలో సగానికి పైగా మద్యం లూటీ చేసి ఎత్తుకెళ్లారు. అప్రమత్తం ఐన అక్కడి సిబ్బంది దుకాణానికి తాళం వేయడంతో వెంటనే దానికి ఎదురుగ ఉన్న మరో దుకాణంలోకి జొరబడి దుకాణంలో ఉన్న మద్యం మొత్తం ఎత్తుకెళ్లారు. ఆ దుకాణంలో ఒక్క సీసా కూడా మిగలలేదని అక్కడి సిబ్బంది తెలిపారు. దాని పక్కనే ఉన్న మరో వైన్ దుకాణం సిబ్బంది అప్రమత్తమై దుకాణానికి తాళం వేయడంతో అక్కడ మాత్రం నష్టం జరగలేదు. అనంతరం రేగులతండా సమీపంలో ఉన్న మరో మద్యం దుకాణంలోకి జొరబడి అక్కడ కూడా ఉన్న మద్యంలో సగానికి పైగా ఎత్తుకెళ్లారు. ఇంతలో అక్కడి యజమాని వచ్చి దుకాణానికి తాళం వేయడంతో సగం వరకు సరుకు మిగిలిందని తెలిసింది. మళ్ళీ మొదట లూటీ చేసిన మద్యం దుకాణంలోకి వెళ్లి తల్లాలు పగలగొట్టే ప్రయత్నం చేయడంతో అప్పుడు చేరుకున్న పోలీసులు అక్కడ ఉన్న జనాన్ని చెదరగొట్టి మళ్ళీ లూటీ జరగకుండా నిరోధించ గలిగారు. మొత్తం మీద ఒక్కసారిగా ఎమ్మార్పీ ధరలకంటే రూ.20 పెంచారని తెలిసిన జనం తిరుగుబాటు చేయడం, మద్యం మొత్తం మద్యం పెట్టెలకు పెట్టెలే ఎత్తుకెళ్ళడం చర్చనీయాంశం ఐంది. ఒక దుకాణంలో దుండగులు ఒక సిసి కెమెరాలను పగలగొట్టారన్న ఆరోపణ కూడా వస్తుంది. ఇంత పెద్ద సంఘటనతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. దుకాణాల వద్ద కాపలా ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా సంబంధిత శాఖా అధికారులు మాత్రం పత్తా లేకపోవడం విశేషం. ఇన్చార్జి బోడు ఎస్ఐ శ్రీకాంత్ , ఇన్చార్జి సీఐ కరుణాకర్, ఇల్లందు డి.ఎస్.పి చంద్రభానులు విచారణ చేపట్టారు.



# జెండా మోసినోడి కంటే మార్చినోడికే అధిక ప్రాధాన్యతా.....???

**- కష్ట కాలంలో పార్టీని కాపాడినందుకేనా మాకీ ఈ దుర్గతి...**

**-అంతర్ మదనంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు**



ఇల్లందు,సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ నీ అంతమొందించి కాంగ్రెస్ పార్టీ రావాలని ఎన్నో కలలుగన్నాము. కెసిఆర్ టక్కరి మాటలకు మోసపోయిన తెలంగాణ ప్రజలు గత సార్వత్రిక ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారు. ప్రజాభీష్టం మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీచి అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీ కష్టకాలమందు జెండా మోసిన మాకు ఏదో ఒక పదవి లభిస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నాము. పార్టీ కష్టకాలంలో పనిచేసిన మాకు అధిష్టాన వర్గం అనేక హామీలు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే మీ కష్టాన్ని మర్చిపోమని ఏదో ఒక నామినేటెడ్ పదవినైనా ఇస్తామని చెప్పి తీరా పార్టీ జెండా మోసిన వారి కంటే మార్చిన వారికే ప్రాధాన్యత ఇస్తుండటంతో చూస్తూ ఉండవలసి వస్తున్నదనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ ఆవేదన వెలిబుచ్చుతున్నారు .ఎన్నో కష్టనష్టాలకొడ్చి ఇల్లందు ఏరియాలో పార్టీని నిలబెట్టి ఆర్థికంగా నష్టపోయాం.గత పది ఏళ్ల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, టిపిసిసి ఆదేశాల మేరకు అనేక కార్యక్రమాలను నిర్వహించామని, అంతేకాకుండా యువనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు హాత్ సే హాత్ జోడో, ఆరు గ్యారంటీ పథకాలను నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో విస్తృత ప్రచారం నిర్వహించామని, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తలపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో పాల్గొని ప్రజా సమస్యలను అధిష్టాన వర్గం దృష్టికి తీసుకువెళ్లామని, ఆ తర్వాత వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అధిష్టాన వర్గం సూచనల మేరకు విరమించుకొని పార్టీ నిర్ణయించిన అభ్యర్థి విజయం కోసం పనిచేశామని అంటున్నారు. అయితే గత కొద్ది రోజులుగా నామినేటెడ్ పదవులు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్న సందర్భంలో మమ్ములను పూర్తిగా పక్కకు పెట్టారని, కష్టకాలంలో పార్టీ జెండా మోసిన తమను గుర్తించకపోవడం బాధాకరంగా ఉందని అంటున్నారు. 2014 వ సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అధికారం కోల్పోవడం తో అనేకమంది టిఆర్ఎస్ లోకి వలస పోయారని, అనంతరం పార్టీ కార్యాలయంలో వేళ్ళ మీద లెక్క పెట్టగలిగే కార్యకర్తలు మాత్రమే మిగడంతో పార్టీపై ఉన్న అభిమానం, ప్రేమ మూలంగా ఇతర పార్టీలోకి వెళ్లకుండా అనేక అవమానాలను భరిస్తూ కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహిస్తున్నామని అంటున్నారు. ఆనాడు అధికార పార్టీ నేతలు తమను అనేక విధాల కవ్వింపు చర్యలకు లోను చేసి చులకనగా చూసినప్పటికీ అదరకుండా, బెదరకుండా కష్టనష్టాలకొడ్చి పనిచేశామని, జిల్లా స్థాయిలో మాకు ఎలాంటి పెద్దదిక్కు లేనప్పటికీ పార్టీలో తామే సీనియర్ నాయకులుగా భావించి అధిష్టాన వర్గం నుంచి వచ్చిన ప్రతీ పిలుపులను విజయవంతం చేసినట్లు వారు పేర్కొంటున్నారు. ఆనాడు హైదరాబాద్ గాంధీభవన్లోకి వెళ్లి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క లను కలిసి ఈ ప్రాంత రాజకీయ పరిస్థితులను వివరించేవారమని, మీరు ఏమీ భయపడొద్దు పార్టీ అండగా ఉంటుందనీ అభయమిచ్చేవారని, కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాయకుల దగ్గరికి వెళ్లి మాట్లాడే అవకాశం కూడా ఉండడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం




**– పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ ప్రాంగణంలో ఎన్నికల అధికారులతో త్వరలో జరగబోతున్న పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సన్నాహక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, అశ్వారావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి వేణుగోపాల్ పాల్గొని పలు సూచనలు చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద సిబ్బంది ఎటువంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అన్ని వసతులు కల్పించాలని. ముఖ్యంగా కేంద్రాల వద్ద ర్యాంప్ సౌకర్యం ఎలక్ట్రిసిటీ వేసవి నేపథ్యంలో మంచినీరు, వైద్యం వసతులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల కొరకు దివ్యాంగులు మరియు 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించే విధంగా ఎన్నికల సంఘం సౌకర్యం కల్పించిందని ఇందుకుగాను నియోజకవర్గంలోని తహసీల్దార్‌లు తగు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమన్వయ సహకారాలతో అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గం లోని ఐదు మండలాలకు సంబంధించిన తహసీల్దారులు కృష్ణ ప్రసాద్, నరేష్, జగదీశ్వర ప్రసాద్, సంధ్యారాణి, పుల్లారావు, ఎన్నికల నయాబ్ తహశీల్దార్ రామకృష్ణ 5 మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాం



**– తహసీల్దార్ సూర్య నారాయణ**

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – పినపాక మండలంలో ఇసుక అక్రమ రవాణా పై ప్రత్యేకంగా ఉంచామని పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. పినపాక మండలంలో ఇసుక రవాణా చేసే ప్రాంతాలను పరిశీలించామని అవసరమైన చోట ట్రెంచ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇసుక రాత్రి వేళల్లో అక్రమ రవాణా చేస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీస్‌శాఖ రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిరంతరం తనిఖీలు ఉంటాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం చెక్‌పోస్టు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా అక్రమ రవాణా అరికట్టేందుకు సహకరించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా చేసిన ట్రాక్టర్‌లను గుర్తించి కేసులు నమోదు చేశామన్నారు. మన ఊరు మన ఇసుక ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటే గ్రామపంచాయతీలకు సైతం లాభం వస్తుందని తెలిపారు.

## హమాలీలకు జీవనభృతి కలిపించాలి

**–డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచలోని రిలయెన్స్‌లో హమాలీలకు జీవనభృతి కలిపించాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హమాలీల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లోని రిలయెన్స్ స్మార్ట్ ఎదురుగా ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో కొత్వాల పాల్గొని, వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ హమాలీల ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేస్తుందన్నారు. హమాలీల కుటుంబాలకు ఆదుకునేలా చర్యలు చేపడతామని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి అప్పారావు, దొడ్డా రవికుమార్, కే సత్య, పి.తులసీరామ్, ఎస్ కే నిరంజన్, ఈ.రాములు, వి.వాణి, బి కాంతి, వర్తక సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారా చిరంజీవి, వజ్జల రాము, ఉండేటి శాంతివర్ధన్, హమాలీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**– ఎస్ పి రోహిత్ రాజుకు ఆహ్వాన పత్రిక అందజేత**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –పాల్వంచ మండలం గుడిపాడు గ్రామంలోని శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మోక్ష వేంకటేశ్వర స్వామి మహోత్సవంలో పాల్గొనాలని జిల్లా ఎస్ పి రోహిత్ రాజుకి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆహ్వాన పత్రిక అందజేసారు. అందజేసిన వారిలో ఆలయ కమిటీ అధ్యక్షులు అరేం ప్రశాంత్, పొన్నంపల్లి తిరుమల రాజు, ఉన్నారు.



## పోలీసుల ఎదుట లొంగిపోయిన మాయిస్టు కమిటి సభ్యులు బుద్ర

**– ప్రభుత్వం అందించే అన్ని ప్రతిఫలాలను అందించేందుకు కృషి చేస్తుంది**

**– జిల్లా ఎస్పి రోహిత్‌రాజు**



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడయిన మడివి బుద్ర అలియాస్ కృష్ణ బుధవారం జిల్లా పోలీసులు, 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోయాడు. ఈ మేరకు జిల్లా ఎస్పి రోహిత్‌రాజు మాట్లాడుతూ మడవి బుద్రఏకృష్ణ 2010వ సంవత్సరంలో చర్ల– శబరి ఏరియా కమిటీలో చేరి 2015వ సంవత్సరం వరకు దళసభ్యునిగా పనిచేసినాడని, 2015వ సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యునిగా ప్రమోషన్ పొంది తెలంగాణ రాష్ట్ర మావోయిస్ట్ పార్టీ ప్రెస్ టీం బాధ్యతలను నిర్వహించినాడని తెలిపారు. మావోయిస్టు పార్టీకి సంబంధించిన విప్లవ 'సాహిత్యాన్ని, ప్రెస్ నోట్లను, కరపత్రాలను తయారుచేస్తుండేవాడని, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చేపట్టిన "ఆపరేషన్ చేయూత" కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం పోలీసులు, 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ సిబ్బంది నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలకు ఆకర్షితుడై స్వచ్ఛందంగా లొంగిపోయారని, తెలంగాణ ప్రభుత్వం తరఫున ఇతనిపై రూ.4 లక్షల రివార్డు ఉందని తెలిపారు. అనేకమంది దళ సభ్యులు,దళ నాయకులు ముఖ్యంగా దళంలో పనిచేస్తున్న యువనాయకులు అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవడానికి నిర్ణయించుకుంటున్నారు. మావోయిస్టు అగ్ర నాయకులు లొంగిపోవాలని నిర్ణయించుకున్న దళసభ్యులను వేరే ప్రాంతాలకు బదిలీ చేయడం, దళం నుండి పారిపోయిన వారిని తిరిగి పట్టుకొని వేధించడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతూ తమ స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం అనేక ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని, స్వయంగా గాని తమ దగ్గరలో గల పోలీసు స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారులను గానీ సంప్రదించగలరని కోరారు. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి,పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్నీ రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## వినాయకపురంలో ఘనంగా ప్రతిష్ఠా వేడుకలు

**–భక్తులకు అన్నదానం**



అశ్వారావుపేట రూరల్, (మేజర్‌న్యూస్)మండలంలోని వినాయకపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో బుధవారం స్వామివార్ల ప్రతిష్ట వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. శ్రీ కోదండ రామాలయ ప్రతిష్ట వేడుకలను తిలకించేందుకు భక్తజన సందోహం చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. కాగా ఆలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు అభిషేకాలు ప్రత్యేక హెూమాలు పురోహితుల వేదమంత్రాల మధ్య జరిగాయి. భక్తులు వీటిని తిలకించి స్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రతిష్ట పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అనేకమంది పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఆలయ కమిటీ ప్రతిష్టా వేడుకలను భక్తుల సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బందులు పడకుండా దేవాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు.



# శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణ ప్రచార రథం ప్రారంభం



**– రథాన్ని ప్రారంభించిన పుర ప్రముఖులు కొత్త వెంకటేశ్వర్లు**

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ఏప్రియల్ 3 నుండి 6 వ తేది వరకు పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసకాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) లో వార్షిక కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన ప్రచార రథంను ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ, సహాయ అర్చకులు ఫణిరాజచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో పూజలు నిర్వహించి పాల్వంచ పుర ప్రముఖులు కొత్త వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఏప్రియల్ 4వ తేదిన జరుగు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణ విశేషాన్ని జిల్లా నలుమూలాల తెలిపేందుకే ప్రారంభించినట్లు తెలిపారు. పాల్వంచ పట్టణ వైద్యులు డా సునీల్ కుమార్, భక్త సమాజ మండలి గౌరవాధ్యక్షులు పసుమర్తి వేంకటేశ్వరరావు చేతుల మీదుగా వాయిస్ ఓవర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తసమాజ మండలి అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణా చార్యులు, ప్రధాన కార్యదర్శి ధర్మపురి రాము, సమన్వయకర్త ఊకె భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ, కోశాధికారి తాటికొండ శ్రీలత, పాల్వంచ పుర ప్రముఖులు డా సునీల్, సలహ మండలి సభ్యులు వంకదారు నర్సింహాకుమార్, మిట్టపల్లి నర్సింహారావు, సువ్వారపు వేంకటేశ్వరావు, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, సేవాదళ్ ఆర్గనైజర్ బండి రాంజీ అంబేద్కర్, కార్యదర్శులు గడ్డం వెంకట సుబ్బయ్య, చనుమోలు శ్రీనివాసరావు, గడ్డం వెంకటనారాయణ భక్త సమాజ మండలి కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, పాల్వంచ పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం











అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని మొండికుంట కేవిఆర్ ఫంక్షన్ హాల్లో సుతారపు రంగయ్య, ఉమా దంపతుల కుమార్తె సంధ్య, వంశీ కుమార్ ల వివాహ వేడుకలోఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేసారు.

**–అన్నప్రాసన్న వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే**

మండలంలోని గోందిగుడెం గ్రామంలో గొల్లపల్లి అనీల్, జ్యోతి ల కుమారుడు నాగవర్షిత్ అన్నప్రాసన్న వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.

– వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

మండలంలోని ఎగులూరులో మడకం లక్ష్మినర్స్, లక్ష్మి ల దంపతుల కుమారుడు చంటి, లక్ష్మి ల వివాహ వేడుకలో పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత మండల నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణ ఏర్పాట్లు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –పాల్వంచ మండలం గుడిపాడు గ్రామంలోని శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయిప్రతి సంవత్సరంహెూలీ ముందు రోజు అంగరంగ వైభవంగా జరిగే స్వామివారి కల్యాణ ఏర్పాట్లు గుడిపాడు ఆలయ కళ్యాణానికి దేవదాయశాఖ పెద్దమ్మ గుడి ఈవో రజిని కుమారి, ఇన్చార్జి ఈవో సుదర్శన్ ఈ కల్యాణానికి దేవాదాయశాఖ డిపార్ట్మెంట్ తరపు నుండి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగవకుండా ఏర్పాట్లు చేయాలని ఈ సంవత్సరం కూడా ఘనంగా స్వామివారి కళ్యాణ వేడుకలు నిర్వహించాలన్నారు.

# దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం







మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్ )–మండలపరిధిలోని కోటకట్ట గ్రామంలో గుండోజు బ్రహ్మాచారి దశదిన కర్మలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకును పరామర్శించారు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# మండలంలో మైనర్ బాలికపై అత్యాచారం...????

సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) మండలంలోని పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మైనర్ బాలికపై అదే తరగతికి చెందిన మైనర్ బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడని అని ప్రచారం జరుగుతుంది. మైనర్ బాలిక గర్భం దాల్చగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

# రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయలను కలిసిన

-మండల యువజన కాంగ్రెస్ నాయకుడు గట్టిగుండ్ల విజయ్ బృందం



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు ని వారి నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు గట్టిగోండ్ల విజయ్ మరియు మండల యువజన నాయకులు.ఈ సందర్భంగా యువజన నాయకుడు గడ్డిగుండ్ల విజయ్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసే వాళ్లని పార్టీ నాయకులు గుర్తిస్తారని వెల్లడించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వారిని పార్టీ గుర్తుపెట్టుకుంటుందని అన్నారు.పదవులు కంటే పార్టీ గెలుపు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధనవతు సంతోష్,దనావతు హరిష్,భూక్యా బాలాజీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గట్టిగుండ్ల గాలిబు పాల్గొన్నారు.

# అమరుడు స్ఫూర్తి ప్రదాత ధానూ నాయక్



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

మార్చి 20 ఖమ్మం నగరం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ధానూ నాయక్ అమరుడు భవిష్యత్తు ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సమ సమాజం కోసం ప్రాణాలర్పించిన ధాను నాయక్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే మనమిచ్చే ఘన నివాళి అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్ నజీమా, కో కన్వీనర్ జంగిపల్లి రవి, ఎల్ హెచ్ పిఎస్ మహిళ అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి సీనియర్ ఉద్యమకారులు బట్టు రాజేందర్ లు కొనియాడారు. ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బా నో తు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు ఎల్ హెచ్ పిఎస్ కార్యాలయంలో ధాను నాయక్ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ పుట్టకముందే ఆ భావజాలం మేరకు విప్లవ వాదిగా మారిన లంబాడి గిరిజన బిడ్డ ధానూ నాయక్ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం కాలంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తన లంబాడి గిరిజన ప్రజలను ఏకం చేసి ఆనాటి దేశ్ ముఖ్ లు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ధానూ నాయక్ యావత్ కుటుంబం ఈ ఉద్యమంలో పాలు పంచుకొని తమ జీవితాలను సార్ధకం చేసుకున్నారని పేర్కొన్నారు. నేటి అనేక సామాజిక రుగ్మతలకు సమస్యలకు ప్రజా వ్యతిరేక విధానాలకు ధానూ నాయక్ స్ఫూర్తితో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఆనాటి దేశ్ ముఖ్ గుండాల చేతిలో హతమైన ఆయన ఎప్పటికీ అమరుడే అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ఆయన విగ్రహాలను ప్రతి తండాలలో నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, రవికుమార్, హరి, శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన

-దోసపాటి చంద్రశేఖర్

-అందరి సహకారంతో సంఘ అభివృద్ధికై ముందుకు కొనసాగుతా

-మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్

-అభినందన తెలిపిన పలువురు సంఘ నాయకులు





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాల్ (సూరి) ఆదేశానుసారం నేలకొండపల్లి మండల కేం ద్రంలోని వాసవి భవనం నందు ఏర్పాటుచేసిన ఆర్య వైశ్య సంఘం సమావేశంలో నూతన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎన్నికకు ఆఫీసర్లుగా గోళ్ళ రాధా కృష్ణమూర్తి గూడవల్లి శ్రీనివాస్,యెచ్చా రాధాకృష్ణమూర్తి సమక్షంలో సభ్యులం దరూ కలిసి మండల అధ్యక్షుడు గా దోసపాటి చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .అనంతరం నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రేగూరి హనుమంతరావు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ మాట్లా డుతూ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.అందరి సహకారంతో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ముందుకు కొనసాగుతానని వెల్లడించారు. ఆర్యవైశ్య సంఘం నేలకొండపల్లి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన రేగూరి హనుమంతరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో అందరి సహకారంతో, ఆర్యవైశ్య సంఘ సభ్యులతో కలిసి ముందుకు కొనసాగుతాని వెల్లడించారు.ఈ సమావేశంలో ఆర్యవైశ్య ప్రముఖులు గెల్ల జగన్మోహన్రావు,వంగవీటి నాగేశ్వరరావు, కొత్త రమేష్, పసుమర్తి శ్రీనివాస్,య ర్రా నాగేశ్వరరావు, రాయపూడి నారాయణరావు,కొప్పు కృష్ణమూర్తి, కొత్త వేణుబాబు, మాటూరి సుబ్రహ్మణ్యం,ఎండూరి బ్రహ్మం, దేవరశెట్టి వెంకటేశ్వర్లు తె ల్లాకుల నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, అశోక్, భువనాసు మోహన్ రావు, గేల్లా వెంకటరమణ, కృష్ణారావు, వెంకటేశ్వర్లు,అయ్యప్ప శ్రీను,రేపాల శేషు, దోసపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముకుంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చెరుకూరి రాజీ ఆధ్వర్యంలో

– పేద మహిళలకు చీరల పంపిణీ



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

మార్చి 20 ఖమ్మం నగరం గత పది సంవత్సరాలు నుండి ముకుందా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతోంది అని ముకుందా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు చెరుకూరి రాజీ అన్నారు ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో ప్రకాష్ నగర్ ఏరియాలో ఆచార్య జయశంకర్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిరుపేద మహిళలకు సుమారు 200 మందికి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముకుందా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు చెరుకూరి రాజీ మాట్లాడుతూ ట్రస్టు పెట్టిన నాటినుండి ఎవరి సహాయ సహకారాలు లేకుండా నా సొంత ఖర్చులతో పేదవారిని ఎంతోకొంత ఆదుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది గతంలో నిత్యవసర వస్తువులు చదువుకున్న పిల్లలకు పుస్తకాలు, మహిళలకు ముగ్గులు పోటీలు ఈరోజు నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. నాకు భగవంతుడు ఇచ్చిన దాంట్లో ఎంతోకంత పేదలకు సహాయం చేయడం నాకెంతో ఇష్టం అందుకనే ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అలాగే మా నాన్న శ్రీరాములు స్వర్గస్తులై నాలుగు సంవత్సరాలు పూర్తయింది నాలుగో వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఆయనకు ఆత్మ శాంతి కలగాలని ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది ఇంకా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నెన్నో చేయాలని మీ అందరి సహాయ సహకారాలు ఉండాలని ఇక్కడికి వచ్చిన పెద్దలందరూ నన్ను దీవించాలని ఆమె కోరారు. భవిష్యత్తులో కూడా ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఉందని పేదవారు ఎక్కడ ఉంటారు అక్కడ అన్నదాన కార్యక్రమాలు నిత్యవసర వస్తువుల దానాలు ఇలాగే వస్త్ర దానాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ గంగాధరం తిలక్, కొప్పెర ఉపేందర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా సూర్యం, పత్తిపాక శ్రీను, సున్న కృష్ణప్రియ, ఎర్రం స్వరూప, రాజీ, అమ్మ ఆదిలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, షేక్ హీమామ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్‌ను సన్మానించిన మున్నూరుకాపు సంగం నాయకులు





ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న అంగన్వాడీ టీచర్ ముదిగొండ అరుణకుమారి ని బుధవారం మున్నూరుకాపు నాయకులు సన్మానించారు.. అరుణ కుమారి గత ఇరవై ఏండ్లుగా ఏనుకూర్ పట్టణంలో అంగన్వాడీ టీచర్ గా పిల్లలకు మంచి పౌష్టికాహారం తోపాటు పిల్లల ఆరోగ్యం విద్య పట్ల శ్రద్ధవహించి పనిచేస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం చే రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు.. ముమ్ముందు కూడా ఇలాగే వృత్తి ధర్మాన్ని పాటిస్తూ మరెన్నో అవార్డులు పొందాలని మున్నూరుకాపు సంగం నాయకులు గ్రామస్తులు ఆమెను అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంగం మండల అధ్యక్షుడు పిన్ని వెంకట నారాయణ,గౌరవాధ్యక్షుడు ఆవుల నర్సయ్య, ఉపాధ్యక్షుడు కోపూరు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పాశం శ్రీనివాసరావు, సంగం నాయకులు పిన్ని వెంకటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# గిరిజన జాతికి వన్నె తెచ్చిన నాయకుడు ఠానూ నాయక్



ఖమ్మం :-సూర్య మేజర్ న్యూస్

ఠానూ నాయక్ 74వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా లకారం ట్యాంక్ బండ వద్దా ఆయన విగ్రహానికి సేవలాల్ సేన రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ మరియు మాజీ కార్పొరేటర్ ధారావత్ రామ్మూర్తి నాయక్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భూమి కోసం భుక్తి కోసం పోరాడినటువంటి వీరుడు ధీరుడు , గిరిజన జాతికి వన్నె తెచ్చిన నాయకుడు అని కొనియాడారు . ఆయన ఆశ సాధన కోసం గిరిజన బిడ్డలంతా అన్ని గిరిజన సంఘాలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వీరు నాయక్ , జిల్లా అధ్యక్షులు బి.మంగ్య నాయక్ , ప్రధాన కార్యదర్శి పాపలల్ నాయక్ , కోశాధికారి శ్యామ్ నాయక్ , సేవలాల్ సేన నాయకులు గోవింద నాయక్ , వి.సురేష్ నాయక్ , గిరిజన రాష్ట్ర నాయకులు తారాబాయి అజ్మీర్ అశోక్ నాయక్ , అజ్మీర కిషన్ నాయక్ , గుగులోతు నెహ్రు నాయక్ , బానోతు రాజు నాయక్ , రవి రాథోడ్ , రవి నాయక్ , కోటేశ్వరావు నాయక్ , మోతిలాల్ నాయక్ , బానోతు వీరన్న నాయక్ , బోడ కమల్ సింగ్ నాయక్ , లకావత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు .

# కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ను సన్మానించిన డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)



నగరం లోని శ్రీ రక్షా హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కొండలరావు డాక్టర్ జీ.వి.గోంగూర వెంకటేశ్వర్లు ఖమ్మం నగరంలో శ్రీ రక్షా హాస్పిటల్ లో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ సందర్భం గా డాక్టర్ జివి మాట్లాడుతూ మాదిగ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నా మిత్రుడు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఎస్సీ మాదిగ మాదిగ ఉప కులాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నాడని వారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని ముందుండి పోరాటం చేస్తున్న మిత్రుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తున మిత్రుడు ముందు ముందు మరెన్నో పదవులు అవరోదించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పండితాపురం జాతరలో మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి

## -బోడేపూడి విఠల్ రావు



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

పండితాపురంలో జరుగుతున్న జాతర కార్యక్రమంలో కీర్తిశేషులు బోడేపూడి రామ కోటేశ్వరావు గారి జ్ఞాపకార్థం వారి కుమారులు సీనియర్ న్యాయవాది బోడిపూడి విట్టల్ రావు ఆధ్వర్యంలో ప్రారంభించిన మెగా అన్నదాన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి, ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి, కామేపల్లి ఎస్సై ప్రవీణ్ రెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుపోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపుడి విఠల్ రావు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారికి కొమ్మి నేపల్లి కొండాయిగూడెం పండితాపురం భక్త బృందం ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి సత్కరించారు కళ్యాణ మహోత్సవం సందర్భంగా జరుగు జాతర కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. ఈరోజు అర్ధరాత్రి 12 గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరగనున్న సందర్భంగా జాతరలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ అడ్వకేట్ బోడెపుడి విఠల్ రావు తన సొంత ఖర్చులతో, వితరణతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాలంటీర్లుగా పనిచేసి ప్రశాంతంగా జరిపారు. ఈ దైవ సన్నిధిలో ఎలాంటి గొడవలు కాకుండా ప్రశాంతంగా స్వామి వారి కళ్యాణం జరుపుకోవాలని, ఏసిపి తిరుపతిరెడ్డి సూచించారు . దగ్గరుండి మల్లి బాబు యాదవ్ పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ, తోటకూరి భద్రయ్య చల్ల మల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, గుగులోతు రవి. టి అనిల్ కుమార్.పాటిబండ్ల ప్రసాద్, అంబడిపూడి వెంకటేశ్వర్లు,దొడ్ల వేణు, తొండల ముత్తయ్య బండి లక్ష్మీ నర్సు, బండి ఉపేందర్, మేకల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదు సిపి సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)




పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా స్థానిక పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులతో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... ముందు జాగ్రత్తగా హిస్టరి షీటర్లు, చెడు నడత కలిగిన రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు నిఘా పెట్టాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేయల న్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నేరాలకు పాల్పడకుండా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని సూచించారు.అక్రమ నగదు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులలో 24%ఇ%7 నిఘా ఉండాలన్నారు.అదేవిధంగా సాధారణ ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపులో ఎన్నికల మార్గదర్శకాల పాటించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖ కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా ఆయుధాల లైసెన్స్ కలిగి ఉన్నవారు వెంటనే వాటిని స్థానిక పోలీసు స్టేషన్లలో డిపాజిట్ చేయాలని సూచించారు.గత ఎన్నికలలో నమోదు అయిన కేసులు, చార్జీషీట్ దాఖలు, తుది నివేదికను ఈ సందర్భంగా పరిశీలించారు. సి-విజిల్ అప్లికేషన్స్ పై విస్తృత ప్రచారంచేయాలని,యువతతో సమావేశాలు నిర్వహించి సి-విజిల్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ నిశితంగా పరిశీలిస్తోందని, ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటిస్తూ సమర్థవ ంతంగా విధుల నిర్వహించాని ఆదేశించారు.పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ విధులు సులభతరం చేయడంతో పాటు మెరుగైన పోలీసింగ్, జవాబుదారీతనం పెంపొందించేందుకు పోలీస్ స్టేషన్ పరిధిని మూడు నుండి నాలుగు సెక్టార్లగా విభజించి ఎస్సై/ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్ కు భాధ్యతలు అప్పగించేందుకు వీలుగా మ్యాపింగ్ సిద్ధం చేయాలన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%ఉ%ఆర్డర్ ప్రసాద్ రావు ఏ ఎస్ పి అవినాష్ కుమార్ పాల్గొన్నారు.

# విజయవంతమైన ఫిజియోథెరపీ శిబిరం...



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల 18 సంవ త్సరాల లోపు వయ సు కలిగిన శారీరక దివ్యాంగ చిన్నారు లకు, పుట్టుకతో శరీర వైకల్యం గల చిన్నారులకు, పాక్షిక పక్షవాత సమస్య వలన కూర్చోవడంలోను, నడవడంలోనూ నిలబడడంలోనూ, శరీరంలోని కండరాల మధ్య సరియైన సమన్వయం లేకపోవడం వల్ల, తన పనులు తాను చేసుకోవడంలో ఇబ్బంది పడే చిన్నారులకు, మండల విద్యాశాఖ అధికారి మోదుగు శాంసన్ పర్యవేక్షణలో ఉచితంగా, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో బుధవారం రోజు లచ్చ గూడెం గ్రామంలోని హై స్కూల్ ప్రాంగణం లోని దివ్యాంగ బాలబాలికలభవిత కేంద్రంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల బాల బాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యురాలు డాక్టర్ జీ .వసంత, మండల దివ్యాంగ చిన్నారుల సమన్వయకర్తలు, కవికొండల శ్రీనివాస్ కృష్ణారావు, ఐ ఈ ఆర్ పి, భూక్యాదస్లి , కేర్ గివర్, ఏ, లలిత కుమారి, అంగన్వాడి ఆయా లచ్చమ్మ పాల్గొన్నారు,

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
రిపోర్టర్లు కావలెను...ఖమ్మం జిల్లా సూర్య పత్రికలో ఈ క్రింది మండలాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేయుటకు విలేకరులు కావలెను....... 1,సత్తుపల్లి టౌన్ (ఆర్సీ ఇన్చార్జి), 2,సత్తుపల్లి రూరల్,3,వేంసూర్, 4,తిరుమలాయపాలెం, మొదలగు మండలాల్లో విలేకరులు కావలెను...... సంప్రదించాల్సిన చిరునామా... పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం, బస్ డిపో దగ్గర,9182039525.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
రిపోర్టర్లు కావలెను...ఖమ్మం జిల్లా సూర్య పత్రికలో ఈ క్రింది మండలాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేయుటకు విలేకరులు కావలెను....... 1,సత్తుపల్లి టౌన్ (ఆర్సీ ఇన్చార్జి), 2,సత్తుపల్లి రూరల్,3,వేంసూర్, 4,తిరుమలాయపాలెం, మొదలగు మండలాల్లో విలేకరులు కావలెను...... సంప్రదించాల్సిన చిరునామా... పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం, బస్ డిపో దగ్గర,9182039525.